ప్రజాశక్తి

శుక్రవారం 25 జులై 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

సమీకరణ లేకపోతే సేకరణ!

24 గ్రామాల్లో త్వరలో నోటిఫికేషన్లు - సిఆర్‌డిఏ పరిధిలో అధికారుల కసరత్తు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా సిఆర్‌డిఎ పరిధిలోని 24 గ్రామాల్లో మలివిడత భూ సమీకరణకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రైతులు వ్యతిరేకిస్తున్నా కొత్త ప్రాజెక్టులకు భూమి అవసరం ఉండటం వల్ల మలి విడత సమీకరణ అనివార్యంగా సిఆర్‌డిఎ అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా అమరావతి రైల్వే లైను, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇతర ప్రాజెక్టుల కోసం ఇప్పటికే ఎంపిక చేసిన 24 గ్రామాల్లో గుర్తించిన భూములను సమీకరణలో తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తుళ్లూరు, అమరావతి, పెదకరపాడు తదితర మండలాల్లోని 24 గ్రామాల్లో కొంత మంది రైతులు వ్యతిరేకిస్తున్నందున ప్రభుత్వం ఈ అంశంపై తర్జనభర్జనలు పడుతోంది. భూములు సమీకరణకు రైతులు ముందుకు రాకపోతే సేకరణ ద్వారా తీసుకోవాలని యోచిస్తోంది. గురువారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఈ మేరకు చర్చించినట్టు తెలిసింది.

రాజధాని గ్రామాల్లో 2015లో భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చిన ప్యాకేజిని ఇప్పుడు కూడా ఇస్తామని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు రైతులు సుముఖత చూపడం లేదు. 2015లో రాజధాని గ్రామాలుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో భూముల ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు రాజధాని సమీపంలోని మండలాల్లో భూములు ధరలు బాగా పెరిగాయని అందువల్ల ▶ 2లో

కొనసాగుతున్న భారీ వర్షాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గురువారం ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో ముసురు వాతావరణం ఏర్పడింది. పంటల సాగుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పలు ప్రాంతాల్లో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా గురువారం సాయంత్రానికి 575 అడుగులకు నీటి నిల్వ చేరింది. పులిచింతల ప్రాజెక్టులోనూ నీటి నిల్వ పెరుగుతోంది. గరిష్ట నీటి నిల్వ 45.77 టీఎంసీలు కాగా గురువారం 20 టీఎంసీలకు చేరింది. గుంటూరు జిల్లాలో 24 రోజుల్లో 127.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 199.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అవసరం కంటే 56 శాతం అదనంగా కురిసిందని అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో ఇప్పటి వరకు 101.4 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 125.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని అధికారులు చెప్పారు. రెండు జిల్లాల పరిధిలో వర్షాభావం తొలగిపోయి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్ల రైతులు సేద్యానికి సిద్ధమవుతున్నారు.

చిలకలూరిపేటలో రహదారిపై నిలిచిన వర్షపునీరు

వినతిపత్రం ఇస్తున్న కౌలురైతులు, సంఘం నాయకులు

అన్ని విధాలా నష్టపోతోంది కౌలురైతులే

- భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- పంట రుణాలు, వ్యవసాయ పథకాలు, సబ్సిడీలను వర్తింపజేయాలి : కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు
- సంఘం ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి - మేడికొండూరు

ఎన్నికలప్పుడు కూటమి ఇచ్చిన హామీ మేరకు భూ యజమానితో సంబంధం లేకుండా కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మేడికొండూరు తహాశీల్దార్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 80 శాతం భూమిని కౌల్దార్లే సాగు చేస్తున్నారని, వీరికిచ్చిన హామీని కూటమి విస్మరించిందని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై రెండు నెలలవుతున్నా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా కౌలురైతు చట్టంపై ప్రభుత్వం ప్రస్తావించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కౌల్దార్లు సాగుకు పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. పురుగు మందులు, ఎరువులను షాపుల్లో అప్పు చేసి తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే గతేడాది పంటలకు సరైన ధరల్లేక సాగుదార్లు నష్టపోయారని, మిర్చికి రూ.11,780 వేల మద్దతు ధర ▶ 2లో

జాషువాకు విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న నాయకులు

జాషువా సాహిత్యంతో ప్రజా చైతన్యం

వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు

నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా సాహిత్యాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు అన్నారు. జాషువా 54వ వర్ధంతి సందర్భంగా గురువారం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ జాషువా ఉమ్మడి గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో జన్మించడం జిల్లాకు గర్వకారణమన్నారు. జాషువా తన జీవితంలో అంటరానితనాన్ని, కుల వివక్షతను ఎదుర్కొన్నారని, అనేక ఆటపోట్లను తట్టుకుని విద్యను అభ్యసించారని చెప్పారు. సామాజిక చైతన్యంతో నాటి సమాజంలోని రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. కుల, మత, ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా, కులవివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా తన సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేశారని, మహిళలపై అత్యాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన కలాన్ని, గళాన్ని ఎక్కుపెట్టారని అన్నారు. నేటి ఆర్థిక, సామాజిక, ▶ 2లో

స్మార్ట్ మీటర్ పెడితే బాంబు పెట్టినట్టే

- మీటరు డబ్బులతోపాటు డిమాండ్ ఆధారంగా అధికంగా వసూళ్లు
- వీటికి వ్యతిరేకంగా 5న సచివాలయాల వద్ద ధర్నాలు
- జయప్రదానికి ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

విద్యుత్ స్మార్ట్ మీటర్ పెడితే బాంబును పెట్టినట్టేనని సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. 'విద్యుత్ స్మార్ట్ మీటర్లు-ప్రజలపై విద్యుత్ భారాలు' అంశంపై స్థానిక పుతుంబాక భవన్‌లో గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడారు. స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టాలని ఎన్నికలప్పుడు లోకేష్ పదేపదే చెప్పారని, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ప్రకటించారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే 16 వేల కోట్ల భారాలు వేశారని, ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధం చేశారని విమర్శించారు. ఈ స్మార్ట్ మీటర్లు బిగిస్తే విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతాయని, ఉదయం ఒకరేటు, మధ్యాహ్నం ఒకరేటు, సాయంత్రం మరో రేటు ఇలా డిమాండ్ ఆధారంగా వసూలు చేస్తారని వివరించారు. రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య, జి.బాలకృష్ణ, కౌలురైతు సంఘం నాయకులు పి.మహేష్ మాట్లాడుతూ అదాని కంపెనీతో కుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న ఈ మీటరు ఖరీదు రూ.17 వేలని, ఈ మొత్తాన్ని 93 నెలల్లో జనం నుండే వసూలు చేస్తారని చెప్పారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 5వ తేదీన అన్ని సచివాలయాల వద్ద ధర్నాకు సమావేశంలో తీర్మానించారు. ఈ ధర్నాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జి.ఉమశ్రీ, డి.విమల, కె.సుధా, జె.స్పందన, కె.శివ దుర్గారావు, పి.ప్రభాకర్‌రావు, ▶ 2లో

మాట్లాడుతున్న విజయ్‌కుమార్

మాట్లాడుతున్న డిఎఒ నాగేశ్వరరావు

అన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ గ్రామన ప్రోత్సహించాలి అని జిల్లా వ్యవసాయ అధికారి ఎ.నాగేశ్వరావు అన్నారు. గుంటూరు జిల్లాలోని వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖలకు సంబంధించిన 209 గ్రామ వ్యవసాయ అధికారులు, గ్రామ ఉద్యాన అధికారులకు వారి డివిజన్ పరిధిలో వున్న గుంటూరు కషి భవన్, మంగళగిరి, దుగ్గిరాల, పొన్నూరు, ఫిరంగిపురం ఎంపిడిఒ కార్యాలయాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకతి వ్యవసాయ సంస్థ మూడ్రోజులపాటు ప్రకతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ విజయ్ కుమార్ జూమ్ మీటింగ్ ద్వారా ప్రకతి వ్యవసాయంలో ముఖ్యమైన 9 సార్వత్రిక సూత్రాలను, ఎ గ్రేడ్, ఏటీఎం, ప్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ మోడల్స్ పద్ధతులను, రైతులు పొందిన ప్రయోజనాలను తెలియజేశారు.మన వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖలు ప్రకతి వ్యవసాయ సిబ్బందికి సహకరించాలని, అన్ని రంగాలు కూడా ఒకే బాటలో పని చేయాలని, ముఖ్యంగా అది ప్రకతి వ్యవసాయమై ఉండాలి అని తెలియజేశారు. రైతులు అందరికి రసాయనాలు వాడకం తగ్గించి సహజ జీవన ఉత్ప్రేరకాలు ఉపయోగిస్తే భూమికి కలిగే ప్రయోజనాలు తెలియజేసి, అందరూ ఈ పద్ధతులు పాటించేలా అవగాహన కల్పించాలి, అది మన బాధ్యత అని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బి.రవీంద్రబాబు, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి, ఎడిఎ మోహన్‌రావు, జిల్లా యంకర్ గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాకవి గుర్రం జాషువా 55వ వర్ధంతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మహాకవి గుర్రం జాషువా 55వ వర్ధంతి వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సత్తెనపల్లిపట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు నందు నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, కళాపూర్ణ కవి దిగ్గజం,విశ్వకవి సామ్రాట్ పద్మభూషణ్ గుర్రం జాషు విగ్రహానికి స్థానికశాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ నివాళ్ళు అర్పించారు. స్థానిక పాత బస్టాండ్ లోని కుటుంబంలో జరిగిన జాషువా వర్ధంతి సభలో సిపిఎం నాయకులు గద్దె చలమయ్య పెండ్యాల మహేష్ గుంటూరు విజయ్ కుమార్లు మాట్లాడుతూ గుర్రం జాషువా ఆనాటి సమాజంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై తన కవితలతో సమాజాన్ని మేల్కొల్పారని అన్నారు ఆయన రచించిన గబ్బిలం నవల మంచి ప్రాచుర్యం పొందినదని అన్నారు. ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కట్టా శివ దుర్గారావు ఏ వీర బ్రహ్మం జి ఉమశ్రీ డి విమల జి రజిని కే సుధా పి ప్రభాకర్ టి సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.మహాకవి గుర్రం జాషువా 55వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మదర్ తెరిసా ఆదరణ సంక్షేమ కేంద్రం అధ్యక్షులు చిలక జాన్సన్ కూచిపూడి కృపారావు, చిలక రమణయ్య చిలకా మరియదాసు మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలు వేసిన నివాళులర్పించారు.

అన్ని విధాలా నష్టపోతోంది కౌలురైతులే

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించినా రూ.6-10 వేలకు మించి సాగుదార్లకు దక్కలేదని తెలిపారు. మిగతా మొత్తాన్ని నష్టపరిహారంగా ఇస్తామన్న ప్రభుత్వం ఇంత వరకు ఇవ్వలేదన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తున్నా అందులోనూ తీవ్ర జాప్యం నెలకొందన్నారు. వీటన్నింటి వల్ల ఎక్కువగా నష్టపోతోంది కౌలురైతులేనని, వారిని అదుకోవడానికి ప్రభుత్వం సత్వరం చర్యలు చేపట్టాలని కోరారు. గుర్తింపు కార్డుతోపాటు పంట రుణాలు, సబ్సిడీలు అందించాలన్నారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, నాయకులు షేక్ ఇమామ్ షరీఫ్, మస్తాన్‌వలి, కరిముల్లా, వెంకటరావు, ప్రకాష్‌రావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా క్యూబా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు మేడికొండూరులో సంఘీభావ నిధి కోసం వసూలు చేసిన రూ.3 వేలను హరిబాబుకు స్థానిక నాయకులు అందించారు.

జాషువా సాహిత్యంతో ప్రజా చైతన్యం

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ పరిణామాల నేపథ్యంలో జాషువా సాహిత్యాన్ని మరింతగా అధ్యయనం చేయాఇలన్నారు. ఎమ్మెల్సీగా శానన మండలిలో ప్రజాసమస్యలను జాషువా లేవనెత్తారన్నారు. జాషువా గుర్తుగా గుంటూరు నగరంలో ఆయన పేరుతో స్మృతి వనాన్ని నిర్మించాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా సమాజంలో కులవివక్ష, అంటరానితనం, దళితులపై దాడులు, మహిళాలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయన్నారు. సామాజిక రుగ్మతులకు వ్యతిరేకంగా జాషువా స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలని, మతోన్మాద శక్తులను నిలువరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు ఇ.అప్పారావు, కె.నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, వై.కృష్ణకాంత్, షేక్ ఖాశిం షహీద్, వై.కృష్ణ, నారాయణ పాల్గొన్నారు.

సమీకరణ లేకపోతే సేకరణ!

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడు ఇచ్చిన ప్యాకేజి ఇప్పుడు ఇస్తే తమకు నష్టం వస్తుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక ప్రభుత్వం ఇచ్చే 1200 గజాల స్థలం తీసుకుని అమ్ముకోవడం కన్నా తామే ఎకరం భూమిని ప్లాట్లు వేసుకుని అమ్ముకుంటే ఎక్కువ మొత్తం వస్తుందని కొంతమంది రైతులు కొత్త వాదనను తెరపైకి తెచ్చారు. దీంతో రైతుల్లో పునరాలోచన మొదలైంది. వాస్తవంగా మలి విడతలో 44 వేల ఎకరాలను తీసుకునేందుకు ప్రభుత్వం తొలుత ప్రణాళిక రూపొందించినా కొన్ని గ్రామాల రైతుల నుంచి వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం మలి విడత సమీకరణను 24 వేల ఎకరాలకు కుదిరించారు. ముందుగా ఆసక్తి ఉన్న రైతుల నుంచి భూములు తీసుకుని సుముఖత చూపని వారి నుంచి భూ సేకరణ ద్వారా తీసుకుంటామని ప్రభుత్వం చెప్పకనే చెబుతోంది. కొంతమంది రైతులు కూడా తమకు 2013 భూ సమీకరణ చట్టం ద్వారా తీసుకుంటే కొంత మేలు కలుగుతుందనే భావనలో ఉన్నారు. అంతేగాకుండా భూమి అప్పగించిన వెంటనే సొమ్ములు తమ ఖాతాలో పడతాయని, సమీకరణలో ప్లాట్లు ఇచ్చి వాటిని అమ్ముకునేందుకు చాలా కాలం పడుతుందనే భావన రైతులలో ఏర్పడింది.

2015లో రాజధాని గ్రామాల్లో 29 గ్రామాల్లో భూములు ఇచ్చిన 30 వేలమంది రైతులకు ఇంత వరకు రిటర్నబుల్ ప్లాట్లు అప్పగించలేదు. పదేళ్లుగా ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. దీంతో రైతులు సమీకరణ ప్రక్రియ తీవ్ర జాప్యమవుతుందనే ఆందోళనలో ఉన్నారు. అందువల్ల సమీకరణకు ముందుకు రాకపోతే సేకరణ ద్వారా భూములు తీసుకుని అందుకు అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇంత కంటే మార్గం లేదని సిఆర్‌డిఎ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం మలి విడత భూ సమీకరణకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు తెలిసింది.

స్మార్ట్ మీటర్ పెడితే బాంబు పెట్టినట్టే

(మొదటి పేజీ తరువాయి)

ఎ.వీరబ్రహ్మం, పి.సూర్యప్రకాశరావు, కె.జగన్మోహ నావు, టి.కోటేశ్వరరావు, కె.అఖిల్ కుమార్, కె.అశోక్, ఆర్.పూర్ణచంద్రరావు, జె.రాజ్‌కుమార్, సిహెచ్.పెద వెంకయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వినుకొండ**

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిపిఎం శ్రేణులు ప్రచారం చేశాయి. ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల పెట్టడానికి ఎవరైనా వస్తే అడ్డుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రమాదాన్ని వివరించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 5వ తేదీన సచివాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశ్వర్లు, కె.హనుమంత్‌రెడ్డి, శివరామకృష్ణ, సురేష్‌రాజా, ముని వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

చెత్త కుప్పలో బాలికా శిశువు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి మండలం నిడమర్రు టిడ్కో గృహ సము దాయాల సమీపంలో అప్పుడే పుట్టిన శిశువును గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. స్థానికులు గమనించి పోలీసులకు ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని శిశువును అంబులెన్స్ సహాయంతో ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వెంటిలేటర్, బాక్సుల సమస్య ఉండడంతో మంగళగిరి రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో గుంటూరు జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శిశు వు ఆరోగ్య నిలకడగానే ఉందని తెలిపారు. శిశువు ఆచూకీ తెలిపిన వారికి, వారి వివరాలు గోప్యంగా ఉంచి రూ.పదివేల నగదు ప్రోత్సాహం ఇవ్వబడుతుందని ఎస్ఐ సిహెచ్.వెంకట్ తెలిపారు. ఏదైనా సమాచారం తెలిసినా మంగళగిరి రూరల్ ఎస్సై 8688831363, మంగళగిరి రూరల్ సీఐ 8688831360, నార్త్ డిఎస్పీ 8688831349 నంబర్లకు అందించాలని కోరారు.

సాగుకు సిద్ధమవుతున్న రైతులు

ప్రజాశక్తి - రొంపిచర్ల : గత నాలుగు రోజులుగా మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. మండలంలో సగటు వర్షపాతం గురువారం వరకు 88 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా ఇప్పటివరకు 111.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం రైతులు పత్తి, మొక్కజొన్న, శనగ పంట వేసేందుకు, కాలువలకు నీరు వస్తే వరి సాగుకు నాట్లు పోసేందుకు కూడా రైతులు సిద్ధమయ్యారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | भारत सरकार का उपक्रम | భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటెపాడు బ్రాంచి (03141),
హరి హర మహల్ ఎదురుగా, కొరిటెపాడు, గుంటూరు-522007,
ఫోన్:0863-2251683, 9324988341
Mail:ubin0803146@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొరిటెపాడు బ్రాంచి (03141). అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు/తనఖాదారులకు/హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఈ-వేలం ద్వారా బ్యాంక్ వారిచే అమ్మటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి **ది.30-06-2025** నాటికి మొత్తం **రూ. 59,36,610.94** (అక్షరాలా యాభై తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల పది రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కొరిటెపాడు బ్రాంచి (03141)**, వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది.14-08-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

ఇ వేలం తేది మరియు సమయం : 14-08-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు: 1. శ్రీ వెన్నపూస బాపి రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి, చిరునామా: డి.నెం: 1-572, కొత్తపాలెం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఏపి-523247. **2. శ్రీమతి వెన్నపూస వాసవి,** భర్త: బాపి రెడ్డి, చిరునామా: డి.నెం: 1-572, కొత్తపాలెం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఏపి-523247.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, పెద్దకాకాని సబ్‌జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామపంచాయతీ లిమిట్స్, కాజా గ్రామం, వి.జి.టి.ఎం ఉడా ద్వారా అనుమతి పొందిన ఆర్.ఎల్.పి.నెం.73/2013/జి.ఎన్.టి లో అనుమతి పొందిన లేఅవుట్‌లోని ప్లాట్ నెం.లు. 16 & 17, డి.నెం.139/1ఎలో విస్తీర్ణం 1354 చ.గ.లు లేదా 1132.12 చ.మీ.ల స్థలం హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): **తూర్పు:** ప్లాట్ నెం.15-100'-9, **పడమర:** ప్లాట్ నెం.18-102'6", **ఉత్తరం:** ప్లాట్ నెం.22 & 23-120'0", **దక్షిణం:** 30" వెడల్పు రోడ్డు-120'-0". **షెడ్యూల్-బి:** శ్రీ సాయి సన్నిధి, మొదటి అంతస్తులో 1354 చ.గ.లలో (షెడ్యూల్-ఏ ఆస్తి) 72.33 చ.గ.లు లేదా 60.47 చ.మీ.ల విస్తీర్ణంలో అవిభక్త, పేర్కొనబడని వాటా స్థలంలో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.201 కు హద్దులు: (డాక్యుమెంట్ ప్రకారం) **తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు మరియు ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం & లిఫ్ట్, **దక్షిణం:** ఖాళీ స్థలం. ఈ నాలుగు హద్దుల్లో 1565 చ.అ.ల విస్తీర్ణం ఫ్లాట్ (అనగా 1252 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 313 చ.అ.ల కామన్ ఏరియా, స్టిల్ట్ ఏరియాలో పార్కింగ్‌తో సహా) కుడివైపున సాధారణ సౌకర్యాలు మరియు సాధారణ మార్గాలతో పాటు.

రిజర్వు ధర (రూ.) : రూ. 42,65,000/-, ధరావత్తు ధర : రిజర్వు ధర పై 10%, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 40,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **www.unionbankofindia.co.in / https://baanknet.com** లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 23-07-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | भारत सरकार का उपक्रम | భారత ప్రభుత్వ రంగ సంస్థ

లక్ష్మిపురం బ్రాంచి
డోర్.నెం.587-112, 80 అడుగుల రోడ్డు,
లక్ష్మిపురం, గుంటూరు జిల్లా-522007.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **లక్ష్మిపురం బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **1. శ్రీమతి ఈమని సత్య వాణి,** భర్త: సాంబశివ రావు, చిరునామా: డి.నెం: 15-14-136, (కొత్త డి.నెం: 54-6-1758/ఎ) షాప్ ఎంప్లాయిస్ కాలనీ, రామాలయం గుడి ప్రక్కన, కాకాని రోడ్డు, గుంటూరు-522001. **2. శ్రీ ఈమని సుబ్బారావు,** తండ్రి: సాంబశివ రావు, చిరునామా: డి.నెం: 15-14-136, (కొత్త డి.నెం: 54-6-1758/ఎ) షాప్ ఎంప్లాయిస్ కాలనీ, రామాలయం గుడి ప్రక్కన, కాకాని రోడ్డు, గుంటూరు-522001. **3. శ్రీ ఈమని వి.ఎస్. విజయ భాస్కర్,** తండ్రి: సాంబశివ రావు, చిరునామా: డి.నెం: 15-14-136, (కొత్త డి.నెం: 54-6-1758/ఎ) షాప్ ఎంప్లాయిస్ కాలనీ, రామాలయం గుడి ప్రక్కన, కాకాని రోడ్డు, గుంటూరు-522001 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 01.05.2025 నాటికి రూ. 46,59,463.35** (అక్షరాలా నలభై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల అరవై మూడు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 07-05-2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారము **తేదీ. 22-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 01.05.2025 నాటికి రూ. 46,59,463.35** (అక్షరాలా నలభై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల అరవై మూడు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవద్ధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు టౌన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గుంటూరు గ్రామం, డి.నెం: 450లో విస్తీర్ణం ఎకరా 6.88 సెంట్లు, డి.నెం: 452/ఎలో విస్తీర్ణం ఎకరా 2.02 సెంట్లు, డి.నెం: 449లో విస్తీర్ణం ఎకరా 6.88 సెంట్లు, డి.నెం: 491లో విస్తీర్ణం ఎకరా 2.15 సెంట్లు, మొత్తం కలిపి ఎకరా 19.73 సెంట్లలో సొసైటీ పేరు మీద ఉన్న ఎకరా 10.04 1/2 సెంట్లను ప్లాట్లుగా విభజించబడింది మరియు ప్లాట్ నెం. 131లో శ్రీమతి ఈమని సత్యవాణి గారి పేరు మీద ఉన్న 150 చదరపు గజాల స్థలం మరియు భవనం. సమీప డి.నెం: 15-14-145 (రెవెన్యూ వార్డు నెం. 24) **హద్దులు: తూర్పు:** స్వామి సత్యనారాయణ గారికి చెందిన ప్లాట్ నెం: 130 - 45 అడుగులు, **దక్షిణం:** నందవాసి రాజారావు గారికి చెందిన ప్లాట్ నెం. 117 - 30 అడుగులు, **పడమర:** ఈమని సాంబశివ రావు గారికి చెందిన ప్లాట్ నెం. 132 - 45 అడుగులు, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు - 30 అడుగులు, ఈ హద్దుల మధ్య ఉన్న విస్తీర్ణం 150 చదరపు గజాల స్థలం మరియు అందులోని భవనం.

తేది: 22-07-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

చర్చి పునర్నిర్మాణానికి కొమ్మారెడ్డి కిరణ్ వితరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని గుండిమేడ గ్రామంలో పునీత అంతోని దేవాలయం పునర్నిర్మాణం కోసం తెలుగుదేశం తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ రూ. 2లక్షల 50 వేలను రెవరెండ్ ఫాదర్ నల్లపాటిబాబుకు గురువారం అంద జేశారు. తెలుగు దేశం తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు జి.రమేష్‌బాబు, కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, గ్రామఅధ్యక్షులు సి. సుబ్బారావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి ఎన్. రాం బాబు, జి.పాములు, జి.కిషోర్ రాజు, బుల్ల సంతోష్, డి. యోహాను, ఎం.ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

హైదరాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సేవ సంస్థ బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ(బ్రెడ్) వారు స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌కు 40 పుస్తకాలను పోస్టు ద్వారా పంపించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్ శోభా దేవి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్యవిజ్ఞానాన్ని పెంపొందించేందుకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు ఇందులో ఉన్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు, ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు పంపించారు.

మోటార్లు, చేతిపంపుల చోరీ కేసులో అరెస్టు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండలంలోని సంఘం జాగర్లమూడి గ్రామంలో జరిగిన వరుస పంపుసెట్లు, మోటార్ల చోరీలో నిందితుణ్ణి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంఘం జాగర్లమూడి గ్రామానికి చెందిన ముద్దాయి చిట్టిబోయిన పవన్ గోపి (25)ని తన ఇంటి వద్దే అరెస్టు చేసినట్లు తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అదే గ్రామంలో సంగమేశ్వర స్వామి ఆలయం, రైతు భరోసా కేంద్రం, కమ్మ స్మశాన వాటిక, గౌడ స్మశానవాటికల్లో పంపుసెట్ల విడిభాగాలను, మరికొన్ని ప్రదేశాల్లో దొంగతనం చేసిన మోటార్లను, చేతిపంపులను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. నిందితుణ్ణి తెనాలి న్యాయస్థానంలో హాజరుపరచగా 14రోజులు రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు. ముద్దాయిని నరసరావుపేట సబ్ జైలుకు తరలించామన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రజల సహకారం ఉంటే అధికారులు అద్భుతంగా సేవలు అందించగలరని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర నాయకులు మాదాసు భానుప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని నరసరావు పేట సెంటర్లోని కార్నర్ పాయింట్స్‌లో నిబంధన లకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే అడ్డు తొలగించడం అభినందనీయమని అన్నారు. పట్టణంలోని జాతీయ రహదారిపై నరసరావుపేట సెంటర్లో తొమ్మిది సీసీ కెమెరాలు అధికారులు ఏర్పాటు చేశారన్నారు. కొందరు అత్యుత్సాహంతో సీసీ కెమెరాలు కనిపించకుండా ఫ్లెక్సీల ను అడ్డుపెడుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి ఆనందం కోసం చిలకలూరిపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాట మాడటం సమర్థనీయం కాదని, రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా అధికారులు కఠినం గా వ్యవహరించాలని కోరారు.

వీధి కుక్కల నుంచి కాపాడండి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలో వీధి కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కుక్కల పెరుగుదల అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని మున్సి పల్ చైర్మన్ మదార్‌సాహెబ్‌ను కోరినట్లు బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జింకల నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. పాఠశాలకు వెళ్తున్న పిల్లల టిఫిన్ బాక్సులు కోసం కుక్కలు ఎగబడుతూ పిల్లల్ని భయభ్రాం తులను గురిచేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతి పదికన వీధి కుక్కలని నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

మహారాజశ్రీ కుటుంబ న్యాయస్థానము /8వ అదనపు జిల్లా జడ్జి ఒంగోలు వారి కోర్టులో

FCOP NO : 175/2024

అంబటి మేరీ ....పిటిషనర్

మరియు

నలుకుర్తి శరత్ బాబు ...రెస్పాండెంట్

To

నలుకుర్తి శరత్ బాబు, తండ్రి భూపాల్,
డోర్ నెం.14- 46- 46,R.Rనగర్,
రెండో లైను, మేరీస్ పేట,తెనాలి,
గుంటూరు జిల్లా.

పైనెంబర్ పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపిన నోటీసు అర్థంకాని విధంగా సంతకం చేసి తీసుకొనినందున మరి ఒకసారి మీనోటీసు నిమిత్తం తేది: 01-08-2025 కివాయిదా వేయుచూ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున మీరు పైతెలిపిన తేదిన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోన వలసినది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శిరిగిరి సరళ
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా

నోటీసు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,అద్దంకి

E.A.No: 116/2024
IN
E. A. No: 602/2019
IN
E.P.No: 64/2010
IN
O.S.No: 199/1984

Between :
రావిపాటి సుబ్బారావు(డైడ్) మరియు 4గురు
...డిగ్రీ హొల్డర్స్ /పిటిషనర్స్ వాదులు (D.H.R)
మరియు
పోతేపల్లి నాగభూషణం (డైడ్) మరియు మరి కొందరు.... రెస్పాండెంట్స్ / జెడిఆర్స్ ప్రతివాదులు/ జెడిఆర్స్

11వ రెస్పాండెంట్ / జె డి.ఆర్
పూసపాటి పవన్ కుమార్ తండ్రి సాంబశివరావు,
బంగారపు షాపు, 3rd line సుబ్బయ్య తోట
మూడవ లైన్, చిలకలూరిపేట టౌన్.

పైనంబరులో డిక్రీ హొల్డర్ మీ వగైరాలపై పొందబడిన డిక్రీఅమలు నిమిత్తం E.P వేసి యున్నాము. E.Pఅమలులో ఉండగా డిక్రీ హొల్డర్ రావిపాటి సుబ్బారావు చనిపోయినందున పై E.Pలో వారి వారసులుగా చేర్చుటకుగాను L.Rపిటిషన్ దాఖలు చేసియున్నాము . పిటిషను నోటీసులు ఎన్ని సార్లు పంపిన అందనందున 31-07-2025 తేదీన నోటీసులు నిమిత్తం కోర్టువారు వాయిదా వేసి యున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పైకోర్టులో కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమషములకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ వలసినది. ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మ**
తేది : 24-07-2025 **ఎం.ఏ,ఎల్.ఎల్.బి**
డిక్రీ హొల్డర్ తరపు అడ్వకేట్,
అద్దంకి

CHANGE OF NAME

I **ORCHU VENKATESH** (Old Name) S/o Orsu Rambabu R/o Door No. 9-109, Kaza Village, Mangalagiri Mandal, Guntur District, A.P. I have changed my name as **ORSU DURGA PRASAD** (New Name) S/o **ORSU RAMBABU,** hereafter my name is known as **ORSU DURGA PRASAD** (New Name) S/o **ORSU RAMBABU.**

NOTICE
IN THE COURT OF THE XII ADDL.DIST.JUDGE:: GUNTUR
M.V.O.P.NO.178/2021

Between:
Shaik Gijjur Mahabu Basha@
Shaik Mahaboob Basha ....Petitioner
And
Chinta Srinivasa Rao & Another
.... Respondents

To,
R-1: Chinta. Srinivasa Rao S/o Sriramulu,House No. 15-14-147, 5th Lane, Employees Colony, RTC Colony, Guntur.

పై నెంబరుపై నెంబరు O.P.ని పిటీషనర్ యాక్సిడెంటుకి నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:02-09-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:02-09-2025

యస్.కాలేషా,
పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు.

SUIT SUMMONS
IN THE COURT OF THE HON□BLE V ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION)::GUNTUR
O.S.No: 1366 / 2019

Between:
Canara Bank,(Erstwhile Syndicate Bank), Mangalagiri Road Branch , Rep.by its Branch Manager. □.. Plaintiff
AND
Sri Bheemavarapu Ramesh & Another
□ Defendants

To,
D-1: Sri Bheemavarapu Ramesh, S/o. Sambaiah,R/o.Door No.11-4-221, 4/2, Rajagarithota, Guntur.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:07-08-2025న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చుడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:07-08-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్,
బృందావన్ గార్డెన్స్ 5వలైను,గుంటూరు.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. DIST JUDGE:: GUNTUR
G.W.O.P. No. 921 / 2025

Between:
Thota Aruna,W/o. Late Sambasiva Rao, R/o. Door No.1-61, Kunchanapalli(V), Tadepalli(Md), GunturDist. ....Petitioner
And
Nil .....Respondent

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు తన మైనరు పిల్లలు అయిన తోట మోహన్‌సాయి మరియు తోట దివ్యాంజలి యొక్క విద్యాబుద్ధులు, బాగోగులు, పోషణ వగైరాలు కొరకు మైనర్లు తాలూకు 2/3వ వంతు అనిర్దిష్టపు అవిబాజ్యభాగపు వాటా ఆస్తిని డెవలప్‌మెంట్/అమ్ముటకు పర్మిషన్ కొరుతూ పిటీషను దాఖలుచేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.19-08-2025**కి వాయిదా వేసినారు. కావున ఆక్షేపణలు ఉన్నవారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టు వారి యెదుట హాజరై తెలుపుకొన గలరు.

Schedule: Guntur Dt., Mangalagiri Sub Dt., Tadepalli (Md),Kunchanapalli Gram Panchayat Area, Kunchanapalli(V)D.Nos.15 and 15A and as per resurvey, D.No.95-2B, an extent of Ac.0.50 cents or 0.20 ecs. of dry land bounded by:**East:**Land of Mahalipati Tirumala Raju, **South:**Land of Thota Venkat Kumar,**West:**Land of the petitioner and her minor children, **North:**Land of Kallam Chinnapa Reddy etc. Within the above an extent of Ac.0.50 cents or 0.20 Hecs. of dry land only.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:19-08-2025

LANKA VIJAY KUMAR, LANKA VAMSI KRISHNA
Advocates for Plaintiffs / Petitioners, Guntur. Cell: 9030595227

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET
DISPUTE. No. 123 /2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chilakaluripet Branch,
Rep. By it's Assistant Division Manager,
...Disputant
And
Nadella Venkateswara Rao & Others
...Opponents

Notice to Opponents 1 TO 6

1.Nadella Venkateswara Rao, S/o. Hanumanthu Rao, Aged about 56 yrs, Business, R/o. D.No:1-1-60, Garapadu, Vatticherukuru Mandal, Guntur District. (Opponent-1)

2.Nimmagadda Padmaja, D/o Harinarayana, W/o. Gopi Krishna, Aged about 44 yrs, Govt. Employee, R/o. D.No:26-28-269m 2nd lane, Gandhi Bomma Centre, A.T. Agraharam, Guntur-4. W/as. Multipurpose Health Assistant. P.H.C. Pedapalakaluru, Guntur. (Opponent-2)

3.Kattevarapu Sudheer Babu, S/o. Ananda Rao, Aged about 56 yrs, Govt. Employee, R/o. D.No:5-54-121, 6/18, Brodipet, Guntur. W/as. Field Asst., Prl. Junior Civil Court, Repalle, Guntur. (Opponent-3)

4.Kondapalli Venkata Maneswara Rao, S/o. Venkataratnam, Aged about 57 yrs, Govt. Employee, R/o. D.No:32-7-313, Alapati Nagar, Chenchupeta, Tenali, Guntur District. W/as. Process server, District Court, Guntur. (Opponent-4)

5.Yenubari Johnson Jaya Chandra, S/o. Jayachandrapaul, Aged about 36 yrs, Govt. Employee, R/o. D.No:25-16-90/5, Lakshminarayanapuram, Medical club Road, Guntur. W/as. Attender, Additional Civil Court, Guntur. (Opponent-5)

6.Mudunuru Sivasai Raju, S/o. Madhusudana Raju, Aged about 49 yrs, Govt. Employee, R/o. D.No:3-29-1-4/B, Near Juit Mill Centre, Ramanuja Kutam, 1st Lane, Krishna Nagar, Pattabhipuram, Guntur. W/as. Process Server, District Court, Guntur (Opponent-6)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 02-08-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On 02-08-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter willbe decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 02-08-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET
DISPUTE. No. 48 /2022

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chilakaluripet Branch,
Rep. By it's Assistant Division Manager,
...Disputant
And
Annapareddy Srinivasa Rao & Others
...Opponents

Notice to Opponents 1 TO 3

1.Annapareddy Srinivasa Rao, S/o. Raghavulu, Aged About:54 Years, R/o. D.No.28-20, Babu Vari Thota Back side, Chilakaluripeta, Guntur Dist. (Opponent-1)

2.Ravala Mahesh Kumar, S/o. Veerabrahmam, Aged About,R/o.D.No.7-8, Opp Old Library, Gabbiti Vari Veedhi, Chowtra Center, Vijayalakshmi Complex, Kapil Chits Kosta Pvt Ltd, Chilkaluripeta, Guntur Dist. (Opponent-2)

3.Chinnam Sri Jyothi, W/o.Bhaskara Rao, Aged About, R/o.D.No.7-8, Opp Old Library Gabbiti Vari Veedhi, Chowtra Center, Vijayalakshmi Complex, Kapil Chits Kosta Pvt Ltd, Chilkaluripeta, Guntur Dist. (Opponent-3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 02-08-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On 02-08-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:02-08-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ::NARASARAOPET
DISPUTE. No. 127 /2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Chilakaluripet Branch,
Rep. By it's Assistant Division Manager,
...Disputant
And
Nagireddy Pulla Reddy & Others
...Opponents

Notice to Opponents 1 TO 4

1.Nagireddy Pulla Reddy ,S/o Chenchu Reddy,D.No 5-110, Solasa, Phirangipuram Road, Guntur(Dist). (Opponent-1)

2.Rolla Venkata Rama Krishna Reddy, S/o Venkateswra Reddy, Flot.no.F5, Shyamala Nagar, 3rd Lane,Guntur (Dist) (Opponent-2)

3.Ravale Mahes Kumar, S/o Vera Brahmam, Kapil Chits Kosta Pvt Ltd, Ghabbiti Vari Street,Chowtra Center, Chilakaluripet ,Guntur.(Dist). (Opponent-3)

4.Chinnam Sri Jyothi, s/o Sivudu, Kapil Chits Kosta Pvt Ltd, Ghabbiti Vari Street, Chowtra Center, Chilakaluripet , Guntur.(Dist). (Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 02-08-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On 02-08-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 02-08-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

In the court of the A.P. Co-Operative Tribunal at Vijayawada
O.P. No. 78/2025

Between :
The Kakatiya Mutually Aided Thrift and Credit Co-Operative Society Limited, Regd. No. AMC/GNT/DCO/2001/532, Rep by its Authorized person, Kothapet, tenali, Guntur District .... Petitioner
AND
R1 : Kaveti Nagulamma @ Nagabhushanamma W/o Ramanaiah, D.No. 17-14-7/2, Islampet, Tenali, Guntur District - 522201
R2 : Kaveti Srinivasa Rao, S/o Ramanaiah, D.No. 17-14-7/2, Islampet, Tenali, Guntur district - 522201
R3 : Kaveti Ramesh, S/o Ramanaiah, D.No. 17-14-7/2, Islampet, Tenali, Guntur district - 522201 .... Respondents

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసివున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషనుకు ఉత్తర్వులు జారీ చేసివున్నారు. కావున మీరు ది. 25-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా క్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయుటమైనది.

వాయిదాతేది : 25-8-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

నవయుగ కవి చక్రవర్తికి ఘన నివాళి

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఎరువులు, పిఎసిఎస్ గోదాములను మండల వ్యవసాయశాఖ అధికారి ఎం.సంధ్యారాణి గురువారం తనిఖీ చేశారు. ఎరువులు కావలిసిన రైతులు సొసైటీలలో లేదా పట్టణంలోని ప్రైవైట్ ఎరువుల దుకాణాల్లో పొందొచ్చని చెప్పారు. వ్యాపారులెవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎరువుల నిల్వలు యూరియా 520 టన్నులు. డిఏపి 310 టన్నులు, కాంప్లెక్స్ 730 టన్నులు, పోటాష్ 107, ఎస్ఎస్‌పి67 టన్నులు మొత్తం 1734 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచామని తెలిపారు. నానో యూరియా, డిఏపిని రైతులు అన్ని పంటలపై ఉపయోగించవచ్చని, పంట పెరుగుదల, నాణ్యమైన అధిక దిగుబడులకు సహాయపడుతుందని, నేల నీరు, వాయు కాలుష్యాన్ని తగ్గింస్తుందని వివరించారు. నానో యూరియాని నీటిలో కరిగే ఎరువులు, సాగరిక, కొన్ని రకాల పురుగు మందులతో కలిపి వాడుకోవచ్చునని చెప్పారు. ఒక ఎకరాకు అరలీటర్ డిఎపి, యూరియా సరిపోతుందని తెలిపారు.

నేడు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పర్యటన

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శుక్రవారం మాచర్ల నియోజకవర్గంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన కారంపూడి ఎస్సీకాలనీలో రూ.15 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసి, అదే కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ఒప్పిచర్లలో రూ.20 లక్షలతో నిర్మించనున్న వడియరాజుల కమ్యూనిటీ హాల్‌కు, రూ.20 లక్షలతో నిర్మించే ముస్లిమ్ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆ తరువాత మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలో రూ.56.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన అనంతరం అదే కాలానీలో రూ.23 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని, చివరగా నాబార్డు సహకారంతో రూ.1.30 కోట్లతో రచ్చుమల్లపాడు గ్రామ రహదారికి శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

ఏపిఓఎస్ఎస్‌లో అడ్మిషన్లను పెంచాలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2024-2025 సంవత్సరంలో అడ్మిషన్‌ల పెంపుదలకు కృషి చేయాలని రాష్ట్ర కో-ఆర్డినేటర్ పి.రవీంద్రనాద్ అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాలను ఆయన గురువారం వచ్చిన సందర్భంగా మాట్లాడారు. అనేక కారణాల వల్ల మధ్యలో చదువు వదిలేసిన వారు ఏపిఓఎస్‌ఓస్ ద్వారా తిరిగి చదువు కోవచ్చని చెప్పారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు. హెచ్ఎం కె.మల్లికార్జునరావు మాట్లడుతూ ఏపిఓఎస్ఎస్‌లో అడ్మిషన్‌లకు ఈనెల 30వ తేది వరకు గడువు ఉందని రూ.200 లేట్ ఫీజుతో వచ్చేనెల 14వ తేది వరకు అవకాశం ఉందని తెలిపారు. వివరాలకు ఉపాధ్యాయులు ఎస్.మరియదాసును, 9440004297, 8522994297 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సత్తెనపల్లిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

వినుకొండలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - వినుకొండ

నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా గురువారం పల్నాడు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల వివిధ సంస్థల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. జాషువా విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి ఆయన కవిత్వాన్ని కొనియాడారు. ఇందులో భాగంగా వినుకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలేశారు. సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా జాషువా రచనలు సాగించారని, సాంఘిక దురాచారాలను అరికట్టేందుకు పాటుపడ్డారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, నాయకులు కె.హనుమంతరెడ్డి, వెంకటప్పయ్య, కె.శివరామకృష్ణ, బి.వెంకటేశ్వర్లు, సురేష్ రాజా, మునివెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పేదల అభ్యున్నతికై అక్షర సమరాన్ని సాగించిన గుర్రం జాషువా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని టిడిపి నాయకులు కోరారు. జాషువా సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో జాషువా విగ్రహం వద్ద నివాళులర్పించారు. సమైక్య అధ్యక్షులు చిలకల జానసుందర్రావు మాట్లాడారు. అట్టడుగు వర్గాలను చైతన్యం పరిచే విధంగా 36 కావ్యాలను జాషువా రచించారని చెప్పారు. అటువంటి వ్యక్తి వినుకొండలో పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్.ప్రసన్న, కోశాధికారి బి.రవికుమార్, పి.విజయ్, కె.దేవ, ఎం.మోహన్‌రావు, జి.కమలాకర్, శ్యామ్, లింకన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతి చేసిన మహనీయుడు గుర్రం జాషువా అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి స్టేషన్ రోడ్డులోని విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు కె.వెంకటేశ్వరరావు, డి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో జాషువాకు నివాళులర్పించారు. లెనిన్ నగర్‌లోని కార్డ్స్ స్కూల్ వద్ద కార్డ్స్ సంస్థ డిప్యూటి డైరెక్టర్ టి.అమర్‌నాథ్ ఆధ్వర్యంలో గుర్రం జాషువ వర్ధంతి నిర్వహించారు. అసమనాతలు పోవాలని తన కలాన్ని ఆయుధంగా చేసుకొని పోరాటం చేసిన మహాకవి గుర్రం జాషువ అని కొనియాడారు. కవిత్వం ద్వారా సామాజిక విప్లవానికి బీజం వేశాడన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

తన రచనల ద్వారా కుల, ఆర్థిక వివక్షపై యుద్ధం ప్రకటించిన సామాజిక చైతన్య కెరటం గుర్రం జాషువా అని పిడిఎఫ్ కన్వీనర్ డి.శేషారావు అన్నారు. పెదకూరపాడులోని కచేరి సెంటర్లో జాషువా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. యార్డు మాజీ చైర్మన్

బి.రాంగోపాల్రావు మాట్లాడుతూ గుర్రం జాషువా తన జీవితాంతం సామాజిక న్యాయం కోసం, సమ సమాజం కోసం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వి.రామనామం, ఎ.సంజీవరావు, ఎం.నరసింహారావు, ఎ.శ్రీనివాసరావు, ఆఫీస్‌ఆలీ, వేణు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయంలో జాషువా వర్ధంతి సభ నిర్వహించగా బాల సాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ మాట్లాడారు. సమాజంపై జాషువ విసిరిన కవిత్వం దళిత జాతిని జాగృతం చేసి అగ్రపీఠంపై నిలబెటిందన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు అజయ్‌బాబు మాట్లాడుతూ అభాగ్యులను కవితా వస్తువులుగా ఎన్నుకుని రచనలు చేసిన కవిదిగ్గజం జాషువ అన్నారు. తొలుత తోట రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జాషువా విగ్రహానికి పూలమాలలేశారు. అనంతరం శివకుమార్‌ను సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విశ్రాంత ఎక్సైజ్ సిఐ జి.నారాయణ జాషువా పద్యాలు పాడి అలరించారు. కార్యక్రమానికి సాహితీ విమర్శకులు డాక్టర్ పీవీ సుబ్బారావు అధ్యక్షత వహించగా, గార్డ్స్ ఉపాధ్యక్షులు జి.యాకోబు, సలహాదారులు డి.చిట్టిబాబు, డి.బుజ్జిబాబు, సిహెచ్.విన్సెంట్‌పాల్, డి.కొండయ్య, బి.వెంకటేశ్వర్లు, టి.సుధాకర హరిప్రసాద్, గౌస్ పాల్గొన్నారు.

విద్యార్థులతో పరిమితికి మించి ప్రయాణం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పాఠశాలలకు పిల్లల్ని తరలించే ఆటోలు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుని ప్రమాదకర స్థితిలో ప్రయాణిస్తున్నాయి. ఒక్కో ఆటోలో 15 మందికిపైగా పిల్లల్ని ఎక్కిస్తున్నారు. ఆ వాహనం ఫిట్‌నెస్ కూడా సరిగా ఉందో లేతో తెలీదు. పట్టణం, చుట్టుపక్క సుమారు 54, కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలున్నాయి. వీటిల్లో 20 వేల మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ పాఠశాల బస్సులు అందుబాటులో లేకపోవడంతో ఎక్కువ మంది ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రాగన్నపాలెం, సుబ్బయ్యతోట, పండరీపురం, కోమరవల్లిపాడు తదితర ప్రాంతాల నుండి పాఠశాల బస్సులున్నా మిగతా ప్రాంతాల్లో విద్యార్థులను తరలించడానికి 100-150 ఆటోలు తిరుగుతుంటాయి. ఇటీవల ఒక విద్యార్థి ఆటో దిగుతుండగా ఆటోకున్న మేకు అరికాలో గుచ్చుకుని పై వరకూ వచ్చింది. అయితే తల్లిదండ్రులకు మాత్రం తమ పిల్లల్ని ఆటోల్లో పంపించక తప్పని పరిస్థితి నెలకొంది.

జాతీయ స్థాయి ఆక్వాటిక్ పోటీలకు ఎస్ఎస్ఎన్ విద్యార్థి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖపట్నంలో ఈ నెల 19, 20 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ ఆక్వాటిక్ అసోసియేషన్ సౌజన్యముతో జరిగిన రాష్ట్ర స్థాయి 2వ జూనియర్స్ బాల బాలికల 'వాటర్ పోలో' టీమ్ ఎంపికల్లో బాలుర జట్టుకు నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కె.శివ సాకేత్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. సుధీర్ గురువారం తెలిపారు. వచ్చే నెల 4-8 తేదీల్లో బెంగుళూరులో జరగనున్న 51వ జాతీయ స్థాయి జూనియర్స్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్-2025 పోటీల్లో శివసాకేత్ పాల్గొననున్నట్లు తెలిపారు. శివసాకేత్‌ను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాండంట్, నరసరావుపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, జాయింట్ సెక్రెటరీ ఊటుకూరి వెంకట అప్పారావు, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస సాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు, కోచ్ జి.సురేష్ అభినందించారు.



డ్రెయినేజీలకు వ్యర్థాలు అడ్డు.. జలమయం అవుతున్న రోడ్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎడతెరిపి లేకుండా ఐదురోజుల నుండి కురుస్తున్న వానతో పట్టణంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల వారు తీవ్రంగా ఇబ్బందుకు పడుతున్నారు. డ్రెయినేజీ కాల్వల్లో నీటి ప్రవాహానికి వ్యర్థాలు అడ్డుపడడంతో నీరంతా రోడ్లపైకి వస్తోంది. పట్టణంలో 10 కిలో మీటర్ల పరిధిలో కాల్వలు ఒకదానికొకటి కలుపుతూ చివరకు గడియారం స్తంభం వద్ద నుంచి ఓగేరు వాగులోకి పసుమర్రు బ్రిడ్జి వద్ద కలసేలా నిర్మించారు. అయితే ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు, ఇతర చెత్తంతా కాల్వల్లోకెళ్లి నీరు సరిగా పారడం లేదు.

విజయవాడ - తెనాలి మధ్య రాకపోకలు బంద్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విజయవాడ-తెనాలి మధ్య పది రోజులుగా రాకపోకలు బంద్ అయ్యాయి. పిడబ్ల్యుడి కట్టపై రోడ్డు విస్తరణ పనులు ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు నుండి వేగంగా జరగడంతో ఆర్ అండ్ బి అధికారులు సిసి రోడ్డు వేసే నిమిత్తం గురువారం రోడ్డుని పూర్తిగా బంద్ చేశారు. నిత్యం ఈ మార్గం వైపు నుండి వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్స్, ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ యూనివర్సిటీ విద్యార్థులు సైతం యూనివర్సిటీకి వెళ్లాలంటే ప్రధాన రహదారి ఇదే అవడంతో, కెఎల్‌యు యాజమాన్యం యూనివర్సిటీ బస్సులను దారి మళ్లించి, మండల పరిధిలోని గుండిమెడ గ్రామం నుండి ప్రాతూరు, అవర్థ బహుళ అంతస్తుల భవనం మీదుగా ప్రాతూర్ రోడ్డు జంక్షన్ జాతీయ రహదారి వైపు వాహనాలు మళ్లిస్తున్నారు. దీంతో ప్రాతూరు రోడ్డు వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగి, ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. కుంచనపల్లి గ్రామం నుండి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయడంతో అధికారులు కుంచనపల్లి వద్ద బోర్డును ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో రోడ్డును నిలిపివేశారు. దీంతో ఈ మార్గం వైపు నుండి ప్రయాణం చేసే రైతులు, కార్మికులు, కాలేజ్ విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. మరో నెల రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాహనదారులు వాపోతున్నారు.

కుంచనపల్లి పిడబ్ల్యుడి కట్టపై బంద్‌చేసి ఉన్న రోడ్డు

వార్డు పర్యటనలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి

వైసీపీ పతనం ప్రారంభం : ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కల్తీ మద్యాన్ని విక్రయించి 30 వేల మంది అమాయకులను బలిగొన్న వైసిపి ప్రభుత్వం పతనం ప్రారంభమయ్యిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక 28, 29 వార్డుల్లో ఆలపాటి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వంపై అభిప్రాయాలను సేకరించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న సీఎం చంద్రబాబు

ప్రజాశక్తి - మంగళగిరి

మాట్లాడుతున్న వేమారెడ్డి

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. స్థానిక 8, 9 వార్డుల్లో గురువారం సాయంత్రం బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ అధ్యక్షత వహించారు. వేమారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మోసం చేయడం మొదటిసారి కాదు ఆయన రాజకీయ ప్రారంభమే వెన్నుపోటుతో ప్రారంభమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళగిరి పట్టణ గౌరవాధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, గుంటూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దామర్ల కుబేర స్వామి, గుంటూరు జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, గుంటూరు జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు ఊట్ల పాల శ్రీనివాసరావు, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి గంజి షణ్ముక్, తదితరులు

వాతావరణంలో మార్పులవల్లే పంట నష్టం

ప్రజాశక్తి - దుగ్గిరాల

అధికంగా రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకం వల్ల, అధిక వర్షాలకు, వాతావరణంలో మార్పులు ఏర్పడి పంట నష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్మెంట్ న్యాచురల్ ఫార్మింగ్ డైరెక్టర్ కె.రాజకుమారి అన్నారు. స్థానిక ఎంపిడీవో కార్యాలయంలో గురువారం తెనాలి డివిజన్‌లోని అధికారులకు, సిబ్బందికి మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమిలోని సారాన్ని కాపాడుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే అంశంపై ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి, రైతు భరోసా కేంద్రం సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. రైతులకు సమాజానికి లాభదాయకంగా ఉండే విధానాన్ని అనుసరించాలన్నారు. ఇటీవల క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాల గురించి మాట్లాడుతూ రెండు నెలల్లో కురవ వలసిన వర్షాలు రెండు రోజుల్లో కురిశాయని చేలలో నీటిని వెంటనే బయటికి పంపించి ఘన జీవామృతం లేదా ద్రవ జీవామృతం వాడాలని లేని పక్షంలో 19 19 19 మరియు యూరియా వాడాలని రైతులకు సలహానిచ్చారు. వరి మొండి మొక్క అది అధిక వర్షపాతానికి తట్టుకుంటుంది రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు చేలలో నీటిని బయటకు పంపించి తక్షణమే తగిన చర్యలు తీసుకొని పంటను కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు తెనాలి మండల వ్యవసాయ అధికారి కే సుధీర్ బాబు కొల్లిపర వ్యవసాయ మండల అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో సిగరెట్లు విక్రయిస్తే కేసు నమోదు

ప్రజాశక్తి - మేడికొండూరు

మాట్లాడుతున్న సిఐ

పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో సిగరెట్లు విక్రయిస్తే చర్యలు తీసుకు సిఐ నాగూర్ మీరా సాహెబ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల రఘు వంద మీటర్ల పరిధిలో ఉన్న షాపులలో సిగరెట్లు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. బహిరంగ దేశాల్లో కూడా రెట్లు తాగే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బహిరంగంగా తాగే వారిని గుర్తించి వారి ఫొటోలు తీసి అనంతరం వారి పేరు మీద అపరాధ రుసుము కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కేసులో నమోదైతే అపరాధ రుచులు 50 రూపాయల నుంచి 200 దాకా విధిస్తామని తెలిపారు. ఒకే వ్యక్తి రెండుసార్లు కంటే అదనంగా పట్టుబడితే వారి పైన చట్టపరమైన కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని. మారిన చట్టాలకు అనుగుణంగా ప్రజలు, వ్యాపారస్తులు ఒక అవగాహన కలిగి నిబంధనలకు విరోధముగా వ్యవహరించకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలల్లో అధ్యాపకులు, తండ్రులు వెళ్ళినప్పుడు సిగరెట్లు తాగడం నిషేధం అని ఉన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ఎఎన్‌యు, మంగళగిరి, తెనాలిలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు, అభిమానులు

పీడిత వర్గాల గొంతుక గుర్రం జాషువా కవిత్వం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సమాజంలో పీడిత, బాధిత వర్గాల గొంతుకగా గుర్రం జాషువా కవిత్వం నిలిచిందని యూనివర్సిటీ పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య పీజే రత్నాకర్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం కవి గుర్రం జాషువా వర్థంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అతిథులు, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య త్రిమూర్తిరావు, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆచార్య పీజే రత్నాకర్ మాట్లాడుతూ తాను ఎదుర్కొన్న అవమానాలు, వివక్షతలను అక్షరమనే ఆయుధంగా మలచుకుని వాటి నిర్మూలనకు విలక్షణమైన పోరాటమన్నారు. అధ్యాపకేతర సిబ్బంది సంఘ నాయకులు కె.కనకరాజు, కె.జేమ్స్ మాట్లాడుతూ జాషువా ఈ ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. పరిశోధకులు శ్యాంసన్, పి.అభిషేక్, రోహిణి, బి.కోటి యాదవ్, అధ్యాపకుడు డాక్టర్ నాగరాజు ప్రసంగించారు. పరిశోధకులు వై.రాజేష్, డాక్టర్ సునీల్, శాస్త్రి, థామస్, పలువురు పరిశోధక సంఘ నాయకులు, విద్యార్థులు హాజరై జాషువాకి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - మంగళగిరి

అసమానతలు లేని సమాజం కోసం కృషి చేయడమే గుర్రం జాషువాకు నిజమైన నివాళి అని జాషువా సాంస్కృతిక వేదిక విజయవాడ కార్యదర్శి జి.నారాయణ అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో చైతన్య హైస్కూల్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 54వ వర్థంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జాషువా సాంస్కృతిక వేదిక సభ్యులు పి.ఐజాక్ న్యూటన్ అధ్యక్షత వహించారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.ఎస్.సాయిప్రసాద్ మాటాడదారు. ఈ కార్యక్రమంలో నాటక దర్శకులు కె.శాంతారావు, ఆంధ్ర నాటక కళాపరిషత్ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరావు, ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్ డైరెక్టర్ ఎస్.బాలకృష్ణ, ప్రిన్సిపల్ ఎస్.సాయి చందు, సిఐటియు నాయకులు జె.వి.రాఘవులు, హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

జాషువా వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆయే విగ్రహానికి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపి పవర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిజిఎం కొండముది సుధీర్ బాబు మాట్లాడుతూ భరతజాతి గర్వించదగ్గ విశ్వకవి గుర్రం జాషువా అని, నవ సమాజానికి పునాదివేసిన కవీశ్వరుడని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి మాట్లాడుతూ సమాజ హితాన్ని, దళిత జాతి చైతన్యాన్ని కాంక్షించి జాషువా చేసిన రచనలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కార్యక్రమంలో గుర్రం జాషువా విజ్ఞాన సమితి ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్, ఉపాధ్యక్షులు వి.రత్నం, కె.రమేష్, పి.రాజేంద్రప్రసాద్, బాల సాహితీ వేత్త షేక్ అబ్దుల్ హకీమ్ జానీ, న్యాయవాదులు ఇందుపల్లి రాజారాం, బి.ప్రసాద్, ఎ.శ్రీనివాస్, వి.శ్రీనివాసరావు, ఇ.ప్రేమ్ కుమార్, జి.సుబ్బారావు, ఎస్. శరత్‌వెంకయ్య, అయినాల మల్లేశ్వరరావు, పాల్‌రాజ్, జయరావు, విన్సెంట్ కుమార్, ఎ.శ్యాంబాబు, కె డేవిడ్, ఆర్ అండ్ బి రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రముఖ కవి గుర్రం జాషువా 54వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనేకమంది వక్తలు మాట్లాడుతూ ఆయన రచనలు విశేష ప్రజాదరణ పొంది ఆయనకు అనేక బిరుదులు సంపాదించి పెట్టాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసనమండలి సభ్యునిగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.సుభాని, పి.యోహాన్, జి.సుగుణరాజు, వి.బుజ్జి బాబు, వి.చింతయ్య, కె.రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక ఆనంద పేటలోని లూథరన్ క్రైస్తవ స్మశాన వాటిక నందు వారి సమాధి వద్ద గుంటూరు నగరపాలక సంస్థ సచివాలయ సంక్షేమ కార్యదర్శులు ఘన నివాళి అర్పించారు. దారివేముల అనిల్ కుమార్ మాట్లాడారు. గుర్రం జాషువా తన జీవితాన్ని మరియు సాహిత్య ప్రస్థానాన్ని వినుకొండలో ప్రారంభించి, తెలుగు ప్రాంత మంతా ప్రయాణించి, విశ్వ వ్యాప్తమై విశ్వనరునిగా సాహిత్య చరిత్రలో నిలిచారన్నారు. లింగాల అజయ్ కుమార్, మార్పూరు అజయ్ కుమార్, వీరబ్రహ్మం, నటరాజ్ మరియు మహాకవి గుర్రం జాషువ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

అన్నదానం చేస్తున్న ఛైర్మన్ సాంబశివరావు, కొండలరావు

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం మెట్ల మార్గంలో భారీ పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సాంబశివరావు మాట్లాడుతూ మూడేళ్లుగా ప్రతి నెలా వచ్చే అమావాస్య సందర్భంగా తమ ట్రస్ట్ ద్వారా 40 మంది దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరువల శెట్టి కొండలరావు, శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ సభ్యులు నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, ఝగ్గా శ్రీనివాసరావు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివన్నారాయణ, మారం మల్లికార్జునరావు, కోరాడ శ్రీనివాసరావు, ఉద్దంటి మురహరిరావు, దోగిపర్తి శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రోడ్డు సేఫ్టీ ఎన్జీఓ ప్రెసిడెంట్ ప్రతినిధులు

మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన పద్మజ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర సచివాలయంలో గురువారం రోడ్డు సేఫ్టీ ఎన్జీఓ ప్రెసిడెంట్ ఆర్.కనకదుర్గ పద్మజ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ట్రాన్స్‌పోర్టు వాహనాల శిక్షణకు లెర్నర్ లైసెన్సులు తీసుకుంటున్నారనీ, బయోమెట్రిక్ విధానం కోసం శిక్షణ సంస్థలను అర్ధాంతరంగా నిలుపుదల చేయాలని కోరుతూ జిల్లా రవాణాశాఖ అధికారులకు ఇచ్చిన ఆదేశాలను ఆమె మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి మాట్లాడుతూ ఇటువంటి అంశాలను ఎన్జీఓల ద్వారా నా దృష్టికి తీసుకువస్తే చర్చించి అమలు పరిచే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రిని కలిసి వారిలో ఎన్జిఓ సభ్యులు బంగారయ్య, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు ఉన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థినికి ఉన్నత చదువు కోసం తేళ్ళ వెంకటేశ్వరరావు రూ.25వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందచేశారు. సత్తెనపల్లి మండలం వెన్నాదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న కొసనా దేవి శ్రీ సాహితి 565 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. దేవిశ్రీ సాహితి తండ్రి కొసనా వెంకటేశ్వరరావు కొన్నేళ్ల కిందట ప్రమాదంలో మరణించగా తల్లి లక్ష్మీసాయి పిల్లలను పోషిస్తోంది. పైచదువులకు పంపే ఆర్థిక స్థోమత లేక చదువు మాన్పించే పరిస్థితికి వచ్చింది. స్థానిక పెద్దలు మాదంశెట్టి వేద్రాద్రి ద్వారా పరిస్థితిని తెలుసుకున్న తేళ్ల వెంకటేశ్వరరావు ప్రముఖ యోగా గురువు రమేష్ ద్వారా విద్యార్థినికి ఆర్థిక సాయాన్ని అందచేశారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పైచదువుల్లోనూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

బోరింగ్ పంపులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అయిదు బోరింగ్ పంపుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. సత్తెనపల్లి డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం సమీపంలో, చంద్రబాబు నాయుడు కాలనీలో, ఎస్ఆర్‌కెటి కాలనీలో బోరింగ్ పంపుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ఈసీ మెంబర్ ముత్తినేని వెంకటేశ్వర్లు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

పంటలను బీమా చేయించుకోండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

రైతులందరూ పంటలు బీమా చేయించుకోవాలని సత్తెనపల్లి ఏడిఏ రవికుమార్ కోరారు. గురువారం సత్తెన పల్లి ఏడిఏ కార్యాలయంలో గ్రామవ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు, బహుళ ప్రయోజన విస్తరణ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రుణాలు పొందని రైతులకి పంటల బీమాపై అవగాహన కల్పించాలని సూచించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద పత్తి పంట ఎకరాకు రూ.1900 చొప్పున, దిగుబడి ఆధారిత పంటల బీమా (పిఎంఎఫ్‌బివై) కింద కంది ఎకరాకు రూ.40లు, ఎర్రమిరప ఎకరాకు రూ.360లు చొప్పున ఈనెల 31వ తేదీ లోగా, వరికి ఎకరాకు రూ.80లు ఆగష్టు15వ తేదిలోగా చెల్లించాలన్నారు. వ్యవసాయాధికారి డి.క్రిష్ణయ్య, వ్యవసాయ విస్తరణాధికారి శివపార్వతి రైతు సేవా కేంద్ర సిబ్బంది పంటల బీమా పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ సుబ్బారావు, అనుదీప్ పాల్గొన్నారు.

మార్గదర్శకుల ద్వారా పేదల అభ్యున్నతి కోసం పి4

వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

దొండపాడు గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమాజంలోని పేదవారిని గుర్తించి, వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, మార్గదర్శకులుగా పిలవబడిన వారి ద్వారా ఆ కుటుంబాలకు సాయం చేయడం, లేదా చేయించడం దీని లక్ష్యమని కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. నరసరావుపేట మండలంలోని దొండపాడు గ్రామంలో గురువారం పి4 సర్వే బంగారు కుటుంబాల వెరిఫికేషన్ కోసం గ్రామసభ ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా మార్గదర్శకులు పని చేయాలని అన్నారు. గ్రామంలోని పేదవారిని గ్రామ పెద్దలు ఆదుకోవాలన్నారు. పేదలకు, అణగారిన వర్గాలకు సహాయ సహకారాలు అందించినప్పుడే పేదరికం పోతుందని అన్నారు. గ్రామంలో సచివాలయ సిబ్బంది పీ4 సర్వే పూర్తి చేసి 139 బంగారు కుటుంబాలను గుర్తించారని మార్పులు, చేర్పుల కోసం గ్రామసభ నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 64 వేల మందిని గుర్తించినట్లు చెప్పారు. 2047 నాటికి జిల్లాలో ఒక్క కుటుంబం కూడా పేదరికంతో బాధపడకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, ఉద్యోగులు, విదేశాలలో ఉండే వారిని సమన్వయ పరిచి మార్గదర్శకులుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆర్డీఓ కె.మధులత, మండల పరిషత్ అధికారి టి.వి. కృష్ణకుమారి, తహశీల్దార్ కె.వేణు గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామసర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలోని నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో గురువారం 15, 17 వార్డులలో వార్డు సభను నిర్వహించారు. పి4 కింద నరసరావుపేట నియోజకవర్గంలో 63 వేల మంది, నరసరావుపేట పట్టణం నుండి 4 వేల మందికి మార్గదర్శకులుగా కేవలం 100మంది ఉన్నారని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. పల్నాడు జిల్లాలో డాక్టర్లు, వ్యాపారులు, ఉద్యోగులు, ఆర్థికంగా స్థిరపడిన వారు, విదేశాలలో ఉంటున్న వారు ఉన్నారన్నారు. పి-4 ద్వారా పేదరికంలో ఉన్న కుటుంబానికి లేదా వ్యక్తికి ఆర్థిక సాయం, రైతులకు, పిల్లలకు, యువతకు ఏదో రూపంలో సాయం చేయవచ్చన్నారు. మాటసాయమైనా చేయ వచ్చునని గుర్తు పెట్టు కోవాలని సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి ఆశయంతో పి-4కు శ్రీకారం చుట్టారని పేదలను ఆదు కోవడం ప్రతి ఒక్కరి విధి అని గుర్తు చేశారు. ఆర్‌డిఓ కె.మధులత, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు పి4 విధివిధానాలు వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు ఇతర ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేయండి

పల్నాడు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రేషన్ దుకాణాలను, గ్యాస్ గోదాములలో తరచూ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పౌరసరఫరాల అధికారులను జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలోని డిప్యూటీ తహశీల్దార్లు, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారుల ఐవిఆర్ఎస్ కాల్స్‌లో రేషన్ పంపిణీపై వ్యతిరేకత, దీపం-2 లబ్దిదారుల నుండి డెలివరి బాయ్స్ రశీదులో ఉన్న రేటుకంటే ఎక్కువగా వసూలు చేయడం, దురుసు ప్రవర్తన ఫిర్యాదులు, అంశాలపై చర్చించారు. ఆ తరహా ఫిర్యాదులు పునరావృతం రాకుండా డిప్యూటీ తహశీల్దార్లు ప్రతి రేషన్ షాపును తనిఖీ చేసి సంబంధిత కార్డుదారులను విచారించి తగుచర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గ్యాస్ డెలివరి బాయ్స్‌ను అదనపు డబ్బు వసూలు చేయకుండా చూడాలన్నారు. ఫిర్యాదులు పునరావృమైన వారి బి-ఫారం, లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

హక్కులపై అవగాహన అవసరం

మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం గురించి ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగిఉండాలని చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు అన్నారు. గురువారం కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం వారు రూపొందించిన పోస్టర్లను కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం పటిష్టమైనదని అన్నారు. వినియోగదారుడు తను నష్ట పోయినప్పుడు తక్కువ ఖర్చుతో వినియోగదారుల కోర్టు ద్వారా నష్టపరిహారం, మానసిక వేదనకు కూడా పరిహారం పొందవచ్చునని తెలిపారు. కల్తీ ఆహారం గురించి, తూకాలలో వ్యత్యాసాలపై ఫోరం సభ్యులు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ఎంఈఓ 2 రత్నకళ, కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, సిఆర్పిఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిరవి, నాయక్, కోశాధికారి బేబీ విక్రమ్, కార్యదర్శిగాలయ్య, సహాయ కార్యదర్శి పొన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఇతరులు

వరినాడుమడులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

వరి రైతులతో సమావేశం

ప్రజాశక్తి - నకరికల్లు

బోరు బావుల ద్వారా వరిసాగు చేస్తున్న రైతులతో నరసింగపాడు గ్రామంలో వ్యవసాయ శాఖాధికారులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పలనాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎం.జగ్గారావు హాజరయ్యారు. రైతులతో మాట్లాడుతూ 2025 ఖరీఫ్‌లో ఏ రకాల వరి సాగు చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో బిపిటి 5204, అంకుర్ పద్మ, అంకుర్ సోనం, ఎక్కువ విస్తీర్ణంలో కెఎన్ఎమ్ 1638 వరి విత్తనాలు నారు పోసినట్లు రైతులు తెలిపారు. పల్నాడు జిల్లాలో 39079 హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేయనున్నట్లు వాటికి సరిపడా విత్తన నిల్వలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరిలో ఎకరాకు 100నుంచి 200 కిలోల వర్మీ కంపోస్టును వాడితే పంట ఉత్పత్తుల నాణ్యత పెరుగుతుందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణదేవ రాయలు, మండల వ్యవసాయాధికారి దేవదాసు, పంచాయతీ కార్యదర్శి అప్పా రావు, వ్యవసాయ విస్తరణ అధికారి దిలీప్ కుమార్, గ్రామవ్యవసాయ సహాయకురాలు ముస్తాక్, జినుగు చంద్రారెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ఆధునీకీకరించిన వాకింగ్ ట్రాక్ ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 3వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.16లక్షల 40వేలతో ఆధునీకరించిన వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. 31వార్డులో రూ.12.3 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లు అంతర్గత డ్రైనేజీలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తెలుగు యువత అధ్యక్షులు కార్తీక్ పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలీ పురుషోత్తమ నాయక్ పాల్గొన్నారు.

యార్డు చైర్మన్‌కు పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్‌గా టిడిపికి చెందిన పిల్లి కోటిని నియమించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఆయనకు అభినందనలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు భోజనం పేట్లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కొల్లిపర రామ కృష్ణ జ్ఞాపకార్థం భార్య కోటేశ్వరమ్మ, వారి కుమారులు శ్రీనివాస రావు, సురేష్ విద్యార్థులకు 100 స్టీల్ ప్లేట్లను అంద జేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. సుందర రావు తెలిపారు. రామిరెడ్డి, వినోద్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు ఏ.ఏ.మధుకుమార్, కెవి.సుబ్బారెడ్డి, ఎన్.నాగేశ్వర రావు సిహెచ్.కోటేశ్వరరావు, ఎం.కృష్ణ, పివి. ఆచార్యులు, ఎన్.నాగప్రసాద్, పీఎం.ఖాన్, పి. కోటేశ్వరరావు, బి.జొనాథన్, జి. సుధాకర్ రెడ్డి, పి.రాజ్యలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట మండలంలోని పాఠశాలల విద్యార్థుల కు రూ. 3లక్షల 63వేల ఖరీదైన 4800 భోజనం ప్లేట్స్, రూ.2లక్షల 50వేల విలువైన నోట్ పుస్తకా లను కోమటినేని వారి పాలెం జడ్పీహెచ్చి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఘంటసాల కరిముల్లా సహకారంతో అందించారని మండల విద్యాధికారి ఏ. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా చికాగో వారి సహకారంతో అందించినట్లు తెలిపారు. త్వరలో విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు.

వెంకటరమణయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఈపూరు

గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయంతి వేడుకలు శాఖ గ్రంథాల యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాస రావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రామ చంద్రపురం పరిధిలోని కొంకుదూరు గ్రామంలో జన్మించిన ఆయన గ్రంథాలయ ఉద్యమంలో విశేష కృషి చేసి గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచారన్నారు. పత్రిక సంపాద కుడుగా గ్రంథాలయ సర్వస్వం పత్రికను ఏర్పాటు చేశారు. 1922లో విజయవాడలో రామమోహన్ గ్రంథాలయ స్థాప నకు కృషి చేశారన్నారు. అయ్యంకి వెంకట రమణయ్యను 1972లో పద్మశ్రీతో గౌరవించారన్నారు.

నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం చీఫ్‌విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజాదర్బార్‌కు ప్రభుత్వ చీఫ్‌విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు.

అధికారుల ముందుచూపు లేకపోవటమే నీటి సమస్యకు కారణం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు, వెనిగండ్ల, గొళ్ళమూడి గ్రామాల్లో నెల రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కారణం ప్రజా ప్రతినిధులు , పంచాయతీ అధికారులకు ముందు చూపు లేకపోవడం నిధులు కేటాయించక పోవడమే కారణమని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో పెదకాకాని, నంబూరు, గొళ్ళమూడి, వెనిగండ్ల గ్రామాలలో మంచినీటి ఫిల్టర్ ట్యాంక్‌లను, చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ చెరువుల్లో నీరు బాగా తక్కువగా ఉన్నాయని గుంటూరు ఛానల్ కాలువ గతంలో ప్రవహిస్తున్న సమయములో అప్పుడు గ్రామాలలోని చెరువులను కనీస స్థాయి నీటి నిల్వలు చేసుకో పోవడం వల్లే మండలంలోని పలు గ్రామాలలో నేడు నీటి సమస్య తలెత్తిందని ఆయన అన్నారు. వాటర్ ఫిల్టర్లు సరిలేక పోవడం నిధులు కొరత మినిమం వాటర్ బెడ్లో ఇసుక కూడా లేదని అన్నారు.

నీటి సరఫరాను పరిశీలిస్తున్న నన్నపనేని శివాజీ

ప్రస్తుతం గుంటూరు ఛానల్‌కు నీటి సరఫరా ఇన్ టైంలో నీరువదరక పోవడం కాలువ మరమ్మతులు లేటుగా చేపట్టడం అధికారుల నిర్లక్ష్యం వలన వేలాది మంది తాగునీటి సమస్య ఎదుర్కోవాల్సి వచ్చిందని, అధికారులు యుద్ధ ప్రాతిపదిక మీద ఫిల్టర్ల నిర్వహణ ఇసుక లాంటి సామాగ్రికి నిధులు కేటాయించాలని అన్నారు. కాలువలో గుర్రపు డెక్క,తూటాకు వంటివి సక్రమ పద్ధతిలో తొలగించ పోవడం గుర్రపు డెక్కకు రసాయనాలు పిచికారి చేయడం వలన నీరు విషపూరితంగా మారాయని ఇప్పటికైనా కాలువ నీరు వదలాలని చెరువులు నింపాలని ఫిల్టర్లు ఇసుక నిర్వహణకు నిధులు కేటాయించాలని .ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రజల నీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకూరి నీలాంబరం,కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

233వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 233వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కే స్టీవెన్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ప్రారంభించారు. దీక్షలలో కొండా ఏడుకొండలు, కొప్పుల అంకమ్మ, దేరంగుల రమణమ్మ, మొలక శారద, దామవరపు సువర్ణకుమారి కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. 300 కుటుంబాలతో ముడిపడి ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. కార్యక్రమంలో షేక్ సుభాని, ఇస్మాయిల్, బాషా, ఖాసీం, షంషుద్దీన్, సి.హెచ్.పిచ్చియ్య, తుపాకుల నాగేశ్వరావు, దుర్గాభవాని, వై.సాంబశివరావు, రమాదేవి, దర్శి నాగమల్లీశ్వరి, వై.సుబ్బారావు, ఎం.గురవయ్య, కాసమ్మ పాల్గొన్నారు.

బోనాల పండుగలో పాల్గొన్న మహిళలు

మంగళగిరిలో బోనాల పండుగ..

ప్రజాశక్తి - మంగళగిరి

దేవాంగ చేనేత కులదేవత చౌడేశ్వరి అమ్మవారు జన్మదినోత్సవాన్ని అమరావతి దేవాంగుల సంక్షేమ సంఘం, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని కొప్పు రావు కాలనీ ఐదవ లైను గల ఆ సంఘం కోశాధికారి అల్లక నమశ్శివాయ ఇంటి వద్ద నుండి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బల్ల వెంకటరమణ అల్లక తాతారావు, అల్లక నమశ్శివాయ, ప్రత్యేక అతిథులుగా దేవాంగ అమరావతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మాడిశెట్టి శివ శంకరరావు, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్, నక్కిన చిన్న వెంకట్ రాయుడు, పృథ్వీ రవి, ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ చేనేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పద్మశాలియ వెల్ఫేర్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, జనసేన నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, టిడిపి సీనియర్ నాయకులు గుత్తికొండ ధనుంజయరావు, జనసేన సీనియర్ నాయకులు మునగపాటి మారుతీ రావు, గంజి చిరంజీవి, చిట్టెం అవినాష్, దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కోలాట, నృత్య ప్రదర్శన, విచిత్ర వేషధారణ, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

విదేశాలలో విద్యాభ్యాసంపై వివిఐటిలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరు గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నో లాజికల్ విశ్వవిద్యాలయంలో గురువారం విద్యార్థులు బహుళ దేశాలలో విద్య, ఆధ్యాయన అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐడిపి గుంటూరు ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2025 నిర్వహించారు. సదస్సులో ఐదు దేశాలనుండి 13 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సును వివిఐటియూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిఐటియూ రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి మాట్లడుతూ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అపార విద్యా అవకాశాలను వినియోగించుకోవాలని, ర్యాంకింగ్ లలో టాప్ యూనివర్సిటీలలో ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఐడిపి గుంటూరు మేనేజర్ రమేష్ మాట్లడుతూ విద్యార్థులు అన్ని విషయాలు

సదస్సులో పాల్గొన్న పలు దేశాల విశ్వవిద్యాలయ ప్రతినిధులు

తెలుసుకున్న తర్వాతనే ఉన్నత విద్య గురించి నిర్ణయం తీసుకోవాలని అందుకు ఇటువంటి ఎడ్యుకేషన్ ఫెయిర్‌లు దోహదపడతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిఐటియూ డీన్ డాక్టర్ ఎం.వి.రఘురామ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ యు.మాధవ్, ప్రోగ్రామ్ కోర్డినేటర్ డాక్టర్ వి. పావెల్ అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు శిక్షణ

ప్రజాశక్తి - పెదకాకాని

మండలపరిధిలోని పలు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ల శిక్షణ గురువారం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. మండలంలోని పెదకాకాని, వెనిగండ్ల, నంబూరు, ఉప్పలపాడు గ్రామాలలో పంచాయతీలను పరిశీలించడానికి వారు నిర్వహిస్తున్న రికార్డులపై శిక్షణ పొందటానికి 17 మంది డివిజనల్ డెవలప్మెంట్ అధికారులు మండలానికి విచ్చేశారు. మండలంలో రెండు రోజులు ఉండే ఈ శిక్షణ కార్యక్రమంలో గురువారం ఆయా పంచాయతీలకు వెళ్లిన అధికారులు పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రికార్డులు, పరిపాలన విధానాల గురించి వివరాలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలోని త్రాగునీరు, పారిశుధ్యం, ఇంటి పన్ను అంశాల గురించి వారు తెలుసుకున్నారు.

రికార్డుల నిర్వహణ గురించి వివరిస్తున్న పంచాయతీ సెక్రటరీ ప్రసాదరావు

పంచాయతీ కార్యాలయాల్లో వినియోగించే రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసరావు పెదకాకాని పంచాయతీ సెక్రటరీ ప్రసాదరావు, పర్యవేక్షకులు కె.రాధామాధవి లత, ఫ్యాకల్టీ బి.వెంకటేశ్వర్లు వలువురు పంచాయతీ కార్యదర్శులు, డిఎల్ఓలు, పంచాయతీ గుమస్తాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌కం టాక్స్ ఆఫీసర్ కిషోర్ కుమార్

ఆదాయపు పన్ను బాధ్యతగా చెల్లించాలి

ప్రజాశక్తి - తెనాలి

పన్నులు సక్రమంగా చెల్లించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెనాలి ఆదాయపు పన్ను శాఖ అధికారి జె.జి.ఎన్.కిషోర్ కుమార్ అన్నారు. జాతీయ ఆదాయపు పన్ను దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆదాయపు పన్ను చెల్లింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ దాసరి అధ్యక్షతన జరిగిన సదస్సులో కిషోర్ కుమార్ మాట్లాడుతూ 1960 జూలై 24న ఆదాయపు పన్ను చట్టం అమలులోకి తెచ్చారని, ఆ రోజును ఆదాయపు పన్ను దినోత్సవంగా జరుపుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖ ఇన్‌స్పెక్టర్లు టి.శంకరరావు, పి.శ్రీనివాసరావు, సూపరిటెండెంట్ ఘట్టమనేని సాయి రేవతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో బంగారు కుటుంబాలు.. వారి అవసరాలను నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

పి4 నీడ్ అసెస్‌మెంట్ సర్వే ద్వారా ఆన్‌లైన్‌లో బంగారు కుటుంబాల లబ్ధిదారులు, వారి కుటుంబ అవసరాల సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవాలని, అప్పుడు మాత్రమే మార్గదర్శకులతో లబ్ధిదారులను అనుసంధానం చేసేందుకు వీలుంటుందని గుంటూరు జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఎస్ .నాగలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని నారాకోడూరు గ్రామంలో పి4 గ్రామసభ నిర్వహించారు. తొలుత మండల ప్రత్యేక అధికారి డి.వందనం, నియోజకవర్గ ప్రత్యేక అధికారి టి.వి.విజయలక్ష్మి, సీఈఓ వి.జ్యోతిబసు, సబ్ కలెక్టర్ వి.సంజనసింహ పి4 కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ 2047కి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భంగా విజన్ - 2047 ప్రణాళికతో రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని ఉద్దేశంతో ప్రజల అభివృద్ధికి ఒక మార్గదర్శితో ఒక బంగారు కుటుంబాన్ని కలపాలని ఉద్దేశ్యంతో అన్ని గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన లక్ష్యంతో

స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

ప్రభుత్వం, ప్రైవేటు అనే కాకుండా ప్రజలను భాగస్వాములను చేసి పీపుల్ , పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ అనే కాన్సెప్ట్‌తో పి4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. కుటుంబంలో తమ కనీస అవసరాలకు సంపాదించే వ్యక్తి , విద్యుత్ సౌకర్యం, గ్యాస్ వాడకం, నీటి సౌకర్యం, బ్యాంక్ అకౌంట్ ఈ ఐదింటిలో ఏ ఒక్కటి లేకపోయినా వారిని బంగారు కుటుంబాల లబ్ధిదారులుగా ఎంపికకు అర్హులని తెలిపారు. నారాకోడూరు గ్రామంలో 217 బంగారు కుటుంబాలను సర్వే ద్వారా గుర్తించామన్నారు. బంగారు కుటుంబాలకు ఏ అవసరాలు ఉన్నాయో ఆ కుటుంబాలకి తెలుసు కాబట్టి సచివాలయ సిబ్బంది మరలా వారి ఇళ్లకు వెళ్లి నీడ్ అసెస్మెంట్ సర్వే చేసి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే దాని ఆధారంగా టైప్ చేయడానికి వీలుంటుందని తెలిపారు. అనంతరం గుండవరం, మంచాల గ్రామాల్లో పి4 మన కార్యక్రమాల పరిశీలనలో బంగారు కుటుంబాల లబ్ధిదారులను మరియు మార్గదర్శకులు అధికారులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ వి.సంజన సింహ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.జ్యోతి బసు, డిఆర్‌డిఎ, పిడి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి టి.వి.విజయలక్ష్మి , మండల ప్రత్యేక అధికారి డి.వందనం, ఎంపీడీఓ టి.ఉషారాణి, తహసీల్దార్ కె.శ్రీనివాసశర్మ, పంచాయతీ కార్యదర్శులు ఎస్.కె.అబ్దుల్‌అజీజ్, కె.శ్రీనివాసరావు, శిరీష, పార్టీ మండల అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, మండల గ్రామస్థాయి పార్టీ నాయకులు, అధికారులు, పి4 మార్గదర్శకులు, బంగారు కుటుంబాల లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి

ప్రజాశక్తి - తెనాలి రూరల్

మొక్కలు నాటుతున్న సంస్థ సభ్యులు

ఏక్ పేడ్ మా కె నామ్ కార్యక్రమానికి నడుంబిగించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ చెట్లను నాటే కార్యక్రమం చేపట్టినట్లు సాయి మంగ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ అన్నారు. మేరా యువ భారత్ ఆదేశాలానుసారం గురువారం చినరావూరు ప్రభుత్వ ఐటీఐలో విద్యార్థులు, సంస్థ సభ్యులతో కలిసి చెట్లను నాటారు. రమేష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై చెట్లను నాటాలన్న ప్రధాని సంకల్పం తమను ఆకర్షితులను చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కార్యనిర్వహణాధికారి కె.శ్యామ్ సుందర్, ముఖ్య అతిథిగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఓ.మార్కండే యులు, సత్యం శివం సుందరం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్, సాయి మంగ సొసైటీ సభ్యులు బి.సుధాకర్, బి.రామకృష్ణారెడ్డి, ఎ.సత్యదేవ్, షేక్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎం, సిసిలకు మార్గదర్శకుల ఎంపిక బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రత్తిపాడు నియోజకవర్గంలో పి-4 అమలులో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులకు ఎంపిక బాధ్యతలను కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌లు, ఎపిఎంలకు అప్పగించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు తెలిపారు. నియోజక వర్గ పరిధిలో గల డ్వాక్రా సంఘాల ప్రతినిధుల సమావేశం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ గురువారం నిర్వహించారు. సిఎం చంద్రబాబు విజన్ 2047 సాకారం చేయుటకు పేదరికం లేని రాష్ట్రాన్ని తయారు చేయుటకు బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శుల ఎంపికకు డ్వాక్రా సంఘాలు, ఎపిఎంలు, సిసిలు స్వీకరించాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి బంగారు కుటుంబం ఏర్పాటుకు ఎవరెవరు ఏమేమి చేయాలో,ఎలా చేయాలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో ఆయన వివరించారు. డిఆర్‌డిఏ పిడీ విజయలక్ష్మి, జెడ్‌పి సిఈవో జ్యోతిబసు, డిఆర్‌డిఏ అదనపు పిడి ఎన్.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు జాషువా పేరు పెట్టాలి

డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పల్నాడు జిల్లాగా పేరు పెట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పద్మభూషణ్ గుర్రం జాషువా 54 వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక నగరంపాలెం వద్ద మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి డొక్కా మాణిక్ వరప్రసాద్ నేతత్వంలో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ గుర్రం జాషువా అపారమైన జ్ఞానంతో కుల ఆధారిత వివక్ష కారణంగా ఎదుర్కొన్న పోరాటాల ద్వారా జాషువా కవిత్వాన్ని సార్వత్రిక దక్పథంతో రచించారన్నారు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుర్రం జాషువా తన జీవితాంతం సామాజిక న్యాయం కోసం అసమానతలు లేని సమాజం కోసం కషి చేసిన మహనీయుడని కొనియాడారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, ఎంజెఎస్‌ఎస్ నాయకులు కావలి బాలస్వామి,అత్తోట జోసెఫ్ కుమార్, కాకుమాను పున్నారావు,ఏపిపి సుకుమార్ దర్శనపు శ్రీనివాస్ అప్పారావు,కుక్కమూడి భగవాన్ దాస్,కాపు సంఘం రాష్ట్ర నాయకులు రాధా మాధ, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్,సురేష్, పరంగి సత్యరాజ్,కడియం జేమ్స్ వినుకొండ నవీన్, చిలువూరు విజయ్, డొక్కా సురేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు నల్లపు నీలాంబరం, భక్తుల అనిల్,సముద్రాల కోటేశ్వరరావు,గాయకులు రమణ,లెనినా,బాబురావు,చంద్రపాల్,సలీం బాబు మరియు గుర్రం జాషువా గారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న విసీ, తదితరులు

2, 3 తేదీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్నాతకోత్సవాలు

హాజరు కానున్న గవర్నర్

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం ఆగస్టు 2న, వర్సిటీ ఆన్‌లైన్ విద్య, పాలిటెక్నిక్ విద్య స్నాతకోత్సవాలు ఆగస్టు 3న నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. గురువారం వర్సిటీలో స్నాకత్సోవం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ స్నాతకోత్సవాలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రామ్‌కుమార్ కాకాని తదితరులు పాల్గొంటారన్నారు. స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీ వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను ప్రధానం చేయనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్‌లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారిలు గౌరవ డాక్టరేట్‌లు అందుకోనున్నారని వెల్లడించారు. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 3వ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని ఆర్‌ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధారాణికి గౌరవ డాక్టరేట్‌ను అందజేస్తామని చెప్పారు. తమ యూనివర్సిటీ రెండువేల మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనుందని, బ్రాంచ్‌ల వారీగా ప్రతిభ చూపిన 26 మందికి బంగారు పతకాలు అందచేస్తామన్నారు. ఆన్‌లైన్ విద్య, పాలిటెక్నిక్ స్నాతకోత్సవంలో కూడా మరో 1200 మందికి డిగ్రీలు అందజేస్తామన్నారు. రెండ్రోజులపాటు జరిగే స్నాతకోత్సవ కార్యక్రమాల్లో విజ్ఞాన్స్ చైర్మన్, ఛాన్సలర్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొంటారన్నారు.

బకాయిలు చెల్లించని డిస్‌ప్లే బోర్డులను తొలగిస్తాం : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులు జులై 31వ తేదీలోగా డిస్ప్లే ఫీజు బకాయిలు మొత్తం చెల్లించాలని, చెల్లించని వారి బోర్డులను ఆగస్ట్ 1వ తేదీ నుండి తొలగిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డుల నిర్వహకులతో ఫీజుల బకాయిలపై ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఏజన్సీల వారీగా డిమాండ్, బకాయిల వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ ప్రకటనల బోర్డుల ఏజన్సీల నిర్వహకులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు గతంలోని బకాయిలు మొత్తం ఈనెలాఖరులోపు చెల్లించాలన్నారు. వార్డు సచివాలయాల వారీగా ఫీజులు చెల్లించిన, చెల్లించని వారి వివరాలతో ఈ నెల 31 సాయంత్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించామన్నారు. నివేదిక మేరకు బకాయిలు చెల్లించని వారి బోర్డులను సమూలంగా తొలగిస్తామన్నారు. అలాగే సదరు బకాయిల వసూళ్లకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ఆగస్ట్ 1 నుండి అనధికార, బకాయిలు ఉన్న సంస్థల ప్రకటనల బోర్డులు, హోర్డింగ్స్ ఉండడానికి వీలు లేదని, పట్టణ ప్రణాళిక అధికారులు మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ బకాయిలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగర కమిషనర్

డిజిటల్ స్పేస్‌లో భద్రతపై మలినేనిలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగం, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్, ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్, రాష్ట్ర యుజవన సేవల విభాగం సంయుక్తంగా 'డిజిటల్ స్పేస్‌లో వ్యక్తిగత, కార్యాలయ భద్రత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా జీవన నైపుణ్యాల కోచ్, ఏఎన్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.వీరారాఘవ సదస్సు అంశంపై విశ్లేషణాత్మకంగా విశదీకరించారు. ఫిషింగ్, మాల్వేర్, సోషల్ ఇంజినీరింగ్, పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై ఆచరణాత్మక చిట్కాలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్టెప్ మేనేజర్ బి.రాధిక మాట్లాడుతూ యువతలో సైబర్ భద్రతపట్ల స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ డి.విజయసారధి, రోటరీక్లబ్ కార్యదర్శి సంతోష్‌కుమార్ చవేరా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరరాఘవ

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు

సమస్త జీవులకు ప్రాణదాతలైన మొక్కలను నాటి వాటిని చెట్లుగా మలచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మేరా యువ భారత్ స్టేట్ డైరెక్టర్ అన్యూమన్ ప్రసాద్‌దాస్ అన్నారు. మేరాయువభారత్ ఆధ్వర్యంలో గురువారం టిపిఎస్ కాలేజిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో రకరకాల పరిశ్రమలు, మోటారు వాహనాల వల్ల వాతావణ కాలుష్యం పెరిగిపోతుందన్నారు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ వాతారణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కోరారు.అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పథ్వి, జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

జెకెసిలో అయ్యంకి వెంకట రమణయ్య జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గురువారం గ్రంధాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయంతి నిర్వహించారు. కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్ మాట్లాడుతూ గ్రంధాలయ పితావహునిగా, గ్రంధాలయోద్ధారకునిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా కీర్తి గడించిన వెంకటరమణయ్య చిరస్మరణీయులన్నారు. గ్రంథాలయాల వికాసానికి అలుపెరుగని కృషి సాగించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపల్ పి.గోపీచంద్ మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమానికి ఊపిరిలూదిన అకుంఠిత దీక్షాపరునిగా అయ్యంకి గురించి అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఎడ్యుకేషనల్ ఫిల్మ్ ప్రదర్శించామన్నారు. కార్యమ్రకంలో కళాశాల డైరెక్టర్ ఎస్ఆర్‌కె.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సాంబశివరావు, వైస్ ఛైర్మన్ సిహెచ్.రాంప్రసాద్, లైబ్రేరియన్ సిహెచ్.నాగభూవాని, అధ్యాపకులు పి.నాగసుశీల, డాక్టర్ వై.ప్రశాంతి, అంజన, వీణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన వీక్షిస్తున్న విద్యార్థులు

రహదారుల అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శారదాకాలనీ 16వ లైను నుంచి 21వ లైను మెయిన్ రోడ్డు నిర్మాణానికి మేయర్ కోవెలమూడి నానితో కలిసి ఎమ్మెల్యే నసీర్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రూ.26 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో శారదాకాలనీలో అడుగుపెట్టాలంటే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. రోడ్లు అధ్వానంగా మారి వాహనదారులు రావాలంటే చుక్కలు కనిపించేవని తెలిపారు. అలాంటి పరిస్థితుల నుంచి సుందరమైన రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం ఏడాది కాలంలోనే వందల కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. వర్షాలు వస్తే ఇళ్లు నీటి మునిగిపోయేవని, ఇప్పుడు డ్రెయిన్ల నిర్మాణం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపబోతున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ కోవెలమూడి నాని, మద్దిరాల మ్యాని, క్లస్టర్ ఇంచార్జ్ మహంకాళి నరసింహారావు, గోళ్ళ ప్రభాకర్, కో క్లస్టర్ ఇంచార్జ్, వంగర ఏడుకొండలు, డివిజన్ అధ్యక్షులు బాజీ, గిరి, రమణ, కేసాని ప్రసాద్, సుభాని, దేశ బోయిన శ్రీనివాస్ యాదవ్, రావూరి మోహన్ కష్ణ, కోట గోపాల్, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, గుడిమెట్ల దయారత్నం, రాచకొండ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.